https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ॒ — అ॒ ఇ॒ ఈ॒ ఉ॒ ఊ॒ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ / జ — 'Zoo' లోని 'Z'మాదిరి. | ظ / జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ట్యూటర్ సహాయం తీసుకోగలరు.

| 1. అల్ ఫాతిహా | 1. సూరతుల్ ఫాతిహా | سُورَةُ الفَاتِحَة مَكِّيَّة 1 |
|---|---|---|
| 1 అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో | బిస్మిల్లాహిర్ ర హ్మానిర్ ర హీమ్ (1) | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ① |
| 2 ప్రశంసలు,పొగడ్తలన్నీ అల్లాహ్‌కు మాత్రమే శోభిస్తాయి. ఆయన సమస్త లోకాలకు పోషకుడు, | అల్ హ్మ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ (2) | اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ② |
| 3 అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడు. | అర్రహ్మానిర్ రహీమ్ (3) | الرَّحْمٰنِ الرَّحِيْمِ ③ |
| 4 ప్రతిఫల దినానికి (అంటే ప్రళయ దినానికి) యజమాని.[1] | మాలికి యౌమిద్దీన్ (4) | مٰلِكِ يَوْمِ الدِّيْنِ ④ |
| 5 మేము నిన్నే ఆరాధిస్తున్నాము, సహాయం కోసం నిన్ను మాత్రమే అర్థిస్తున్నాము.[2] | ఇయ్యాక నఅ్‌బుదు వ ఇయ్యాక నస్‌తఈన్ (5) | اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ⑤ |
| 6 మాకు రుజుమార్గం (సన్మార్గం) చూపించు. | ఇహ్‌దిన స్సిరాత్వల్ ముస్తఖీమ్ (6) | اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ⑥ |
| 7 నీవు అనుగ్రహించిన వారిమార్గం, నీ ఆగ్రహానికి గురికాని వారి, అప మార్గానికి లోనుకాని వారి మార్గం (చూపు). | స్సిరాత్వ ల్లజీన అన్‌అమ్‌త అలైహిమ్ గైరిల్ మగ్‌దూబి అలైహిమ్ వ ల ద్దాల్లీన్. (7) | صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ⑦ |

1. "ఆనాడు ఏ మనిషీ ఎవరికొరకైనా ఏదన్నా చెయ్యగలగటమన్నది అసంభవం, ఆ రోజు అధికారమంతా అల్లాహ్ చేతుల్లోనే ఉంటుంది." (ఇన్ ఫిత్వార్ - 19) – అదీ తీర్పుదినమంటే!
2. దీని ప్రకారం అల్లాహ్‌నుగాక వేరొకరిని పూజించటంగానీ, సహాయం కొరకు వేరితరులను మొరపెట్టుకోవటంగానీ ధర్మసమ్మతం కాదు. ఫాతిహా సూరా చివర్లో 'ఆమీన్' పలకటం అత్యంత మహత్పూర్వకమని మహనీయ ముహమ్మద్ (సఅసం) పదే పదే తాకీదు చేశారు.